క్లుప్తంగా

భద్రతా నియమాలు పాటించాలి



ర్యాలీ ప్రారంభిస్తున్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అతికనాజ్, ఆర్టీసీ డీఎం సురేష్

రాయదుర్గంటౌన్: రహదారి భద్రతా నియమాలు విధిగా పాటించాలని రాయదుర్గం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అతికనాజ్, ఆర్టీసీ డీఎం సురేష్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని మోటార్ వెహికల్ కార్యాలయం నుంచి వినాయక సర్కిల్ వరకూ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి 20 నుంచి ఫిబ్రవరి 19 వరకూ భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. రోడ్డు నిబంధనలు పాటించడం, అవగాహన పెంచుకోవడం ద్వారానే ప్రమాదాల నివారణ సాధ్యమన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ ప్రసాద్‌బాబు, ఆటో డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం



ఇంటింటా ప్రచారం చేస్తున్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి

రాయదుర్గం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి అన్నారు. మండలంలోని వేపరాల, నాగిరెడ్డిపల్లి, కాశీపురం గ్రామాల్లో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న వైఎస్ జగన్‌ను మరోసారి గెలిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. మాయమాటలతో మభ్యపెట్టే టీడీపీ నాయకులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, శివారెడ్డి, బోర్‌వెల్ నాగిరెడ్డి, కోళకుర్తి జయరామిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు దిలావర్ బాషా, సచివాలయాల కన్వీనర్ మురహరి, సర్పంచులు నసీమా బేగం, గంగమ్మ, భారతి, ఎర్రిస్వామి రెడ్డి, ఎంపీటీసీలు మదీనా, అరుణ్ కుమార్, నాయకులు రామాంజనేయులు, నాగేంద్ర, ముక్కణ్ణ, ప్రహ్లాద, జనార్దన, నారాయణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీమ జీవనవిధానానికి హెచ్చరిక 'సాధన'



మాట్లాడుతున్న సాహితీ విమర్శకుడు డాక్టర్ కె. నాగేశ్వరాచారి

రాయదుర్గం రూరల్/కళ్యాణదుర్గం రూరల్: రాయలసీమ జీవన విధానం , దుర్భిక్ష పరిస్థితులపై ఒక హెచ్చరిక డాక్టర్ శాంతినారాయణ రచించిన 'సాధన' నవల అని ప్రముఖ సాహిత్య విమర్శకుడు డాక్టర్ నాగేశ్వరాచారి అన్నారు. రాయదుర్గం మండలంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖాధిపతి డాక్టర్ కె.లక్ష్మీనారాయణ అధ్యక్షతన సోమవారం సాధన పరిచయ సభ నిర్వహించారు. రచయిత, వైఎస్సార్ జీవిత సాఫల్య పురస్కార గ్రహీత డాక్టర్ శాంతి నారాయణ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ బండి నారాయణస్వామి, కవి ఉప్పరపాటి వెంకటేశులు, కళాశాల కమిటీ సభ్యుడు బసవరాజు, అధ్యాపకుడు నారాయణ, విశ్రాంత అధ్యాపకుడు అయూబ్ ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కళ్యాణదుర్గంలోని ఎస్వీజీఎం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 'సాధన' నవల పరిచయ సభలో రచయిత డాక్టర్ శాంతి నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఎం. శేషయ్య, తెలుగు శాఖాధిపతి ఎం.టి.జ్యోత్స్న, అధ్యాపకులు ఎం.పరమేష్, సూర్య నాగిరెడ్డి, కవిత, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికీ 'శ్రీరామరెడ్డి' తాగునీరు



మాట్లాడుతున్న తహసీల్దార్ బాలఈశ్వరరెడ్డి

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండలంలోని ప్రతి గ్రామానికీ త్వరలో 'శ్రీరామరెడ్డి' తాగునీరందిస్తామని ఎంపీపీ ఎం.పవిత్ర, జెడ్పీటీసీ హసీనబాను అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయా శాఖల పరిధిలో చేపట్టిన పురోగతి, అభివృద్ధిపై వివరించారు. అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడారు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చొరవతో నియోజకవర్గంలో 39 గ్రామాలకు రూ.41 కోట్ల వ్యయంతో శ్రీరామరెడ్డి తాగునీటి పథకాన్ని పునరుద్ధరించే పనులు చేపట్టారన్నారు. ఇందులో 19 గ్రామాలు డి హీరేహాళ్ మండలంలో ఉన్నాయన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలన్నారు. అనంతరం బదిలీ అయిన ఎంపీడీఓ భాస్కర్‌బాబును సత్కరించారు. మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, మండల కన్వీనర్ ఎం. వన్నూర్‌స్వామి, తహసీల్దార్ బాల ఈశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ రఘునాథ్, వైస్ ఎంపీపీ బళ్లారి లింగన్న, కో–ఆప్షన్ సభ్యుడు అబు బుల్లా, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

- నాలుగేళ్లలో దుర్గానికి రూ.3,051 కోట్ల ఖర్చు
- బ్రహ్మసముద్రంలో రూ.40 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం
- ఈనెల 11న సిద్ధం'కు భారీగా తరలిరావాలి
- ఎంపీ తలారి రంగయ్య



కళ్యాణదుర్గంలో మాట్లాడుతున్న ఎంపీ, సమన్వయకర్త తలారి రంగయ్య



కంబదూరులో మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయం (సరోజా కాంపౌండ్)లో సోమవారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ, కళ్యాణదుర్గం రూరల్ మండలాల పరిధిలోని కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, గృహ సారథులు, వలంటీర్లు, డీలర్లు, మెప్మా ఆర్‌పీలు, ముఖ్య నాయకులతో 'సిద్ధం' కార్యక్రమం విజయవంతంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సామాన్యులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గుర్తింపు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. కళ్యాణదుర్గంలో నాలుగేళ్లలో రూ.3,051 కోట్ల నిధులు పేదల ఖాతాలల్లోకి నేరుగా జమ చేశారన్నారు. తాను కళ్యాణదుర్గం సమన్వయకర్తగా వచ్చాక ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కన్నేపల్లి, భూపసముద్రం బ్రిడ్జిని ఎంపీ నిధులు రూ.40 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో కళ్యాణదుర్గం రూపు రేఖలను మార్చేందుకు శాయశక్తుల పనిచేస్తానన్నారు. దేశం మొత్తం వలంటీర్ వ్యవస్థ వైపు చూస్తోందన్నారు. తన సహకారంతోనే కిసాన్ రైలు, సెంట్రల్ యూనివర్శిటీ ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. ఈనెల 11న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాప్తాడులో నిర్వహించే 'సిద్ధం' భారీ బహిరంగ సభకు తరలిరావాలని ఎంపీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్లు అర్చన, ఆంజినేయులు, సీనియర్ నాయకులు దొణస్వామి, తిరుమల వెంకటేశులు, సుధీర్, గోళ్ల సూరి, రెహమాన్, అఫ్జల్, సోమశేఖర్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, ఇబ్రహీం, షేక్షావలి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

కంబదూరు: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా, పేదరిక నిర్మూలన జరగాలన్నా మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎంపీ, నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. జిల్లాలో ఈనెల 11న జరగనున్న సిద్ధం కార్యక్రమానికి పార్టీ క్యాడర్,కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం కంబదూరు మల్లేశ్వరస్వామి ఆలయంలో పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చంద్రబాబు, పవన్‌లు అబద్ధపు హామీలతో మోసం చేసేందుకు వస్తారని, ప్రజలు వారి మాయలో పడి మోసపోకుండా పార్టీ శ్రేణులు అప్రమత్తం చేయాలని సూచించారు. అంతకుముందు ఎంపీ మల్లీశ్వరాలయంలో పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, వాల్మీకి సేవా సమితి తాలూకా అధ్యక్షుడు గోవింద్, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, నాయకులు తిమ్మరాయుడు, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, దొణస్వామి, గోళ్ల సూరి, డాక్టర్ బొమ్మయ్య, చిక్క నాగన్న, మీసేవ కుమార్, మల్లురి వెంకటేశులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

కళ్యాణదుర్గం: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. సోమవారం రాత్రి పార్టీ కార్యాలయం నుంచి గాంధీ చౌక్, టీ సర్కిల్ తదితర ప్రాంతాల్లోని ప్రధాన రహదారిలో వాకింగ్ చేస్తూ వ్యాపారులు, వాహనదారులు, ప్రజల సమస్యలపై ఆరా తీశారు. జరుగుతున్న సీసీ రోడ్డు పనులు నాణ్యతను పరిశీలించారు. వాహనదారులకు ఇబ్బంది లేకుండా త్వరతగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం ప్రధాన రోడ్డులో విద్యుత్ లైట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఎంపీ ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, నాయకులు తిరుమల వెంకటేశులు, నరేంద్రరెడ్డి, శ్రీకాంత్, ఆంజినేయులు, ఇబ్రహీం, షేక్షావలి, చిరు, మల్లి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ పర్యటన

కళ్యాణదుర్గం: ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య మంగళవారం కుందుర్పి, బ్రహ్మసముద్రం మండలాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు ఎంపీ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలైంది. ఉదయం 10.30 గంటలకు బ్రహ్మసముద్రం, మధ్యాహ్నం 3.30 గంటలకు కుందుర్పి గ్రామాల్లో జరిగే సమావేశాలకు ఎంపీ హాజరు కానున్నారు. ఆయా మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జేసీఎస్ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వలంటీర్లు, డీలర్లు, గృహసారథులు, ముఖ్య నాయకులు హాజరు కావాలన్నారు.

నేడు కార్యకర్తల సమావేశం

బొమ్మనహాళ్/కణేకల్లు: బొమ్మనహాళ్ మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ వన్నల్లి రామాంజనేయులు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరవుతారన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, ఎంపీపీ, కోఆప్షన్ సభ్యులు, గృహ సారథులు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు. అలాగే కణేకల్లులోని బీస్మిల్లా ఫంక్షన్ హాలులో మెట్టు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు.

బాల్యవివాహాలను అరికడదాం

కుందుర్పి: బాల్య వివాహాలను పూర్తిగా నియంత్రించాలని జిల్లా బాల్య వివాహాల నియంత్రణ కమిటీ జిల్లా అధ్యక్షుడు నారాయణస్వామి, సీడీపీఓ అక్కమ్మ సూచించారు.సోమవారం మండల కేంద్రంలో బాల్యవివాహాల నియంత్రణ, ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ,అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బాసటగా 'వైఎస్సార్ బీమా'



బీమా సొమ్ము పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్: ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ బీమా పథకం పేదలకు బాసటగా నిలుస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. పట్టణంలోని 17వ వార్డులో ఇటీవల మహమ్మద్ రఫీక్, షేక్ అబ్దుల్ మజీద్ అనారోగ్యంతో మృతి చెందారు. ఇటీవల నామినీలకు రూ.10 వేలు తక్షణ ఆర్థికసాయం పంపిణీ చేయగా మిగతా రూ.90 వేలు మంజూరైంది. సోమవారం కౌన్సిలర్ సాబిరా బీతో కలసి బాధిత కుటుంబ సభ్యులకు రూ.90 వేల చొప్పున ఆర్థికసాయాన్ని చైర్‌పర్సన్ అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌని లావణ్య, షబ్బీర్, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, బషీర్ అహ్మద్, గౌని శ్రీరామిరెడ్డి, గోల్డ్ ఇస్మాయిల్, రామాంజనేయులు, నిజాముద్దీన్, కృష్ణమూర్తి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 4వ వార్డులో ఇటీవల గుండెపోటుతో సయ్యద్ దాదాఖలందర్ మృతి చెందాడు. బీమా కింద ఇటీవల రూ.10 వేలు తక్షణ ఆర్థికసాయాన్ని పంపిణీ చేయగా మంజూరైన మిగతా రూ.90 వేలను సోమవారం సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో కలిసి మృతుడి భార్య హుస్సేన్‌బీకి కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి అందజేశారు.

సంక్షిప్త సమాచారం

చెక్ పోస్టుల తనిఖీ

విడపనకల్లు/బెళుగుప్ప: సరిహద్దులో ఉన్న విడపనకల్లు, డొనేకల్లు చెక్ పోస్టులను సోమవారం గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్ రెడ్డి తనిఖీ చేశారు. త్వరలో జరగపోయే ఎన్నికల దృష్ట్యా కర్ణాటక సరిహద్దులో ఉన్న చెక్ పోస్టులను తనిఖీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్, విడపనకల్లు ఎస్‌ఐ హుస్సేన్ సాబ్,సెబ్ ఎస్‌ఐ మధుసుదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే డీఎస్పీ బెళుగుప్ప మండలంలో పర్యటించి పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్‌ఐ శివను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ రామదాసు, హెడ్ కానిస్టేబుల్ బాలనరసింహులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కణేకల్లు: కర్ణాటక నుంచి వచ్చే వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాయదుర్గం రూరల్ సీఐ జే.ప్రసాద్‌బాబు ఆదేశించారు. కణేకల్లు ఎస్‌ఐ శ్రీనివాసులతో కలిసి సోమవారం రూరల్ సీఐ పులచెర్ల, పుల్లంపల్లి, ఎన్.హనుమాపురం, మాల్యం, సొల్లాపురం, పెనకలపాడు తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అనంతరం మాల్యం వద్ద ఆయన వాహనాల తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ ఈశ్వరయ్య, హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములున్నారు.

క్యాన్సర్ దినోత్సవంపై ర్యాలీ

బొమ్మనహాళ్: ప్రతి ఒక్కరికీ క్యాన్సర్‌పై అవగాహన ఉండాలని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతా భార్గవి సూచించారు. సోమవారం మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో జీవించాలి

కూడేరు: మండలంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు సహకారమందించాలని ప్రజాప్రతినిధులను సీఐ శివరాములు కోరారు. కూడేరు మండల పోలీస్ స్టేషన్ అప్‌గ్రేడ్ కావడంతో సీఐగా శివరాములుని ఉన్నతాధికారులు నియమించడంతో రెండు రోజుల క్రితం ఆయన బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఎంపీపీ నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, మండల కో–ఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, ఎంపీటీసీ సభ్యుడు శివలాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి, జిల్లా ట్రేడ్ యూనియన్ సహాయ కార్యదర్శి మంజునాథ్ రెడ్డి తదితరులు సీఐని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

రాయదుర్గంటౌన్: సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప సూచించారు. సోమవారం 31వ వార్డు కౌన్సిలర్ తాడూరు భాగ్యతో కలిసి 17వ సచివాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవాశివప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, కృష్ణమూర్తి, గోల్డ్ ఇస్మాయిల్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

వరిగడ్డి వామి దగ్ధం

కణేకల్లు: మండలంలోని యర్రగుంట గ్రామంలో రైతు కుపేంద్రకు చెందిన వరిగడ్డివామి సోమవారం దగ్ధమైంది.రాయదుర్గం అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కాగా గడ్డివామి దగ్ధంతో రూ.30 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

మౌలిక వసతులు కల్పించాలి

రాయదుర్గంటౌన్: నియోజకవర్గంలో అంబేడ్కర్ భవనం, విగ్రహం ఏర్పాటు, ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్లతో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ఈశ్వరయ్య మాదిగ, జిల్లా అధ్యక్షుడు హరి గోపాల్ మాదిగ, గుమ్మఘట్ట ఇన్‌చార్జ్ సతీష్, నాయకులు ఏటీఎల్ గోవిందు, తిప్పేస్వామి, పీఆర్ పెన్నప్ప, నియోజకవర్గ అధ్యక్షుడు వన్నూరుస్వామి పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణ సమీపంలోని రైల్వే బ్రిడ్జి దగ్గర సోమవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరు గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. ముదిగల్లు గ్రామానికి చెందిన మల్లప్ప ద్విచక్రవాహనంలో కళ్యాణదుర్గానికి బయలుదేరాడు. బెళుగుప్ప మండలం ఎలువలంకకు చెందిన సురేంద్ర ద్విచక్రవాహనంలో కళ్యాణదుర్గం వస్తూ ఢీకొన్నాడు. ప్రమాదంలో ఇద్దరూ గాయపడగా స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



రత్న రాధిక కూడేరు | శ్రీదేవి శెట్టూరు | ఇందిరారాణి కణేకల్లు | హరినాథ్‌రావు బెళుగుప్ప | వెంకటేశ్వర్లు గుమ్మఘట్ట

చిట్టిబాబు రాయదుర్గం | దస్తగిరయ్య విడపనకల్లు | నిత్యానందబాబు కంబదూరు | ఈశ్వరయ్య బ్రహ్మసముద్రం | హనుమంతు కుందుర్పి | సీకే శ్రీనివాసులు ఉరవకొండ

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ

సాక్షి నెట్‌వర్క్: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో సోమవారం తహసీల్దార్లు బాధ్యతలు స్వీకరించారు. వారికి రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ఎన్నికల రణభేరికి 'సిద్ధం'

- జగన్ గెలుపు చరిత్రాత్మక అవసరం
- 'సిద్ధం' సభ విజయవంతం చేయాలి
- ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు



మాట్లాడుతున్న ఏపీఐఐసీ చైర్మన్, సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



హాజరైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

రాయదుర్గం: రానున్న సార్వత్రిక ఎన్నికల రణభేరికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని, పేదలు, పెత్తందార్ల మధ్య పోటీ ఉండబోతుందంటూ ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని తన నివాసం వద్ద గుమ్మఘట్ట, డి హీరేహాళ్ మండలం సోములాపురంలో సుదర్శనరెడ్డి స్వగృహం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్ గెలుపు చరిత్రాత్మక అవసరమన్నారు. రాష్ట్రంలో దుష్ట చతుష్టయసంతో కూడిన పెత్తందార్ల వ్యవస్థంతా ఏకమై పేదల పక్షనా పోరాటం చేస్తున్న సీఎం జగన్‌పై కౌరవసైన్యం లా దండెత్తి వస్తున్నారని, దాన్ని ప్రతిఘటించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా ఏపీలో సువర్ణ పాలన సాగుతోందన్నారు. కులమతాలు, పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా డీబీటీ ద్వారా రూ.1.45 లక్షల కోట్లు నేరుగా పేదల ఖాతలకు చేర్చిన ఘనత సీఎం జగన్ కే దక్కిందన్నారు. జగన్ సీఎంగా ఉంటేనే సంక్షేమ పథకాలు ఉంటాయన్నారు. ఏమాత్రం పొరపాటు పడినా జన్మభూమి కమిటీల్లాంటి రాక్షస రాజ్యం కొనితెచ్చుకున్న వాళ్లవుతామన్నారు. రాజకీయాల్లో 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 ఏళ్లు సీఎం నంటూ చంద్రబాబు గొప్పలు పోవడం తప్పా చెప్పుకోవడానికి ఒక్క పథకం లేదన్నారు. కేపీదొడ్డి సర్పంచ్ ఎన్. రమేష్ విజ్ఞప్తి మేరకు సీఎంగా జగన్ ప్రమాణం చేసిన మూడు నెలల్లోపే సచివాలయం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. బీటీపీ కి కృష్ణా జలాలు తరలించే విషయం వేగవంతం చేయిస్తామన్నారు. అలాగే ఈ నెల 11న రాప్తాడులో తలపెట్టిన 'సిద్ధం' ఎన్నికల సభ విజయవంతం చేయాలన్నారు.

అపర భగీరథుడు వైఎస్సార్

రాయదుర్గం పట్టణ ప్రజల దాహార్తి తీర్చిన అపార భగీరథుడు దివంగత నేత వైఎస్సార్ అని మెట్టు కొనియాడారు. రాజశేఖఉరెడ్డి ముఖ్యమంత్రి కాక ముందు రాయదుర్గం లో భీకరమైన నీటి ఎద్దడి ఉండేదని, తుంగభద్ర జాలాలు తీసుకొచ్చి దాహం తీర్చిన గొప్పదార్శనికుడని గుర్తుచేశారు. పట్టణంలోని 19వ వార్డు అంబేడ్కర్ కాలనీలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిలర్ శారద, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, ఇతర కౌన్సిల్ బృందం, వార్డు ఇన్‌చార్జులతో కలసి మార్నింగ్ వాక్ పేరుతో విస్తృతంగా పర్యటించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అభివృద్ధిని స్థిరంగా నిలుపుకోవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, గుమ్మఘట్ట, డి హీరేహాళ్ మండల కన్వీనర్లు గౌని కాంతారెడ్డి, ఎం.వన్నూర్ స్వామి, ఎంపీపీ ఎం.భవాని, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు నాగిరెడ్డి, సోములాపురం సదర్శనరెడ్డి, నాయకులు పొరాళ్ల శివా, తాళ్లకెర వీరభద్రారెడ్డి, గోనబావి ప్రతాప్‌రెడ్డి, ఆర్టీ కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యానారాయణరెడ్డి, కురుబ సంఘం అధ్యక్షుడు రామాంజినేయులు, బీసీ సంఘం అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, నాగలాపురం అంజిరెడ్డి, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గ సమావేశం

ఉరవకొండ: స్థానిక బళ్లారి బైపాస్‌లోని దేవాంగ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గస్థాయి వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశంలో ఈనెల 10న రాప్తాడులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సిద్ధం సభ విజయవంతంపై సన్నాహక సమావేశం నిర్వహిస్తామన్నారు. సమావేశానికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తప్పకుండా హాజరుకావాలన్నారు. అలాగే పాత గాంధీబజారులో రూ.20 లక్షల వ్యయంతో గాంధీ విగ్రహం నుంచి కన్యకాపరమేశ్వరీ ఆలయం వరకూ నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి విశ్వేశ్వర రెడ్డి భూమి పూజ చేస్తారన్నారు.

ఎంపీడీఓగా అల్లాబకాష్

రాయదుర్గం రూరల్: ఎంపీడీఓగా టి. అల్లాబకాష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా ఆలూరు నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు.

బెంగళూరుకు వెళ్లి పింఛన్ అందజేత



బెంగళూరుకు వెళ్లి పింఛన్ అందిస్తున్న వలంటీర్లు సుష్మిత, ఎర్రిస్వామి



అనంతపురంలోని ప్రైవేటు ఆస్పత్రిలో పింఛన్ అందిస్తున్న వలంటీర్ పార్వతి

ఉరవకొండ: స్థానిక మార్కండేయ స్వామి ఆలయం వద్ద నివాసముంటున్న లోకేష్ కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం 3వ సచివాలయ పరిధిలోని వలంటీర్ సుస్మిత బెంగళూరుకు వెళ్లి ఆయనకు పింఛన్ అందించి అందరి మన్ననలు పొందింది. సీఎం జగన్‌కు పింఛన్‌దారుడు కృతజ్ఞతలు తెలిపాడు.

వజ్రకరూరు: మండల కేంద్రానికి చెందిన తడకల ఖాజాబీ కొద్దిరోజుల క్రితం బెంగుళూరులోని యలహంకలో ఉన్న కుమారుడు అబ్దుల్‌వద్దకు వెళ్లింది. అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ అక్కడే ఉండిపోయింది. విషయం తెలుసుకున్న వలంటీర్ బెస్త ఎర్రిస్వామి సోమవారం బెంగుళూరుకు వెళ్లి ఆమెకు పింఛన్ సొమ్ము అందజేశాడు. ఈ సందర్భంగా ఆమె వలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది.

అనంతపురానికి వెళ్లి..

గుమ్మఘట్ట: బీటీ ప్రాజెక్టు గ్రామానికి చెందిన దివ్యాంగురాలు అనితమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురికావడంతో తల్లిదండ్రులు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న వలంటీర్ పార్వతి ఆస్పత్రికి వెళ్లి అనితమ్మకు పింఛన్ సొమ్ము అందించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ శభాష్ వలంటీర్ అంటూ ప్రశంసించారు.

చింతచెట్లు నరికివేయడంపై ఆందోళన

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో చింత, వేప చెట్లను అనుమతి లేకుండా వైద్యాధికారిణీ శ్రీలక్ష్మి నరికివేసి విక్రయించడంతో సోమవారం ఆస్పత్రిలో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామానికి చెందిన పయ్యావుల సత్యన్న, నిరంజన్, మారుతి, కురుబ నాగరాజు, ఫోటో బసవరాజు, తదితరులు చింత, వేప చెట్లు నరికివేతపై వైద్యాధికారిణిని నిలదీయగా నిర్లక్ష్యంగా సమాధానమిచ్చింది. ఆగ్రహించిన గ్రామస్తులు వైద్యాధికారిణి చాంబర్ ముందే కింద కూర్చొని ఆందోళనకు దిగారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, నేమకల్లు సర్పంచ్ పరమేశ్వర, నాయకులు జయరామ్‌రెడ్డి, వీరన్నగౌడ్, అంజనేయులు వారికి మద్దతు నిలిచి వైద్యాధికారిణి నిర్లక్ష్యంపై మండిపడ్డారు. తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులకు నచ్చచెప్పారు. మరోసారి ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తానని, నిర్లక్ష్యంగా వ్యవహించినందుకు తప్పైందని వైద్యాధికారిణి అనడంతో ఆందోళనకారులు శాంతించారు.

క్రీడా దుస్తుల వితరణ

బొమ్మనహాళ్: దర్గాహొన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కబడ్డీ క్రీడాకారులకు ఆర్డీటీ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను వితరణ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు రవిప్రసాద్ తెలిపారు. పాఠశాలలో 22 మంది కబడ్డీ క్రీడాకారులకు ఆర్డీటీ రూ.12 వేల వ్యయంతో దుస్తులు వితరణ చేసిందన్నారు.